

## సర్పంచ్ గా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### హెగ్డోలి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాముచి నాగరాజు

**కోటగిరి, దీక్షప్రభ:** హెగ్డోలి గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాముచి నాగరాజు పేర్కొన్నారు. సోమవారము ఆయన తన అనుచరులతో గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను బరిలో ఉన్నట్లు చెప్పారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలందరికీ మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభ్యున్నతికి కృషి చేస్తారని అన్నారు. గ్రామస్తులంతా ఏకమై తనను భారీ మెజారిటీతో గెలిపించాలని తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## నన్ను గెలిపిస్తే సుంకిని గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా


### సుంకిని గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి షాజీ పటేల్



**కోటగిరి,దీక్షప్రభ :** తనను సర్పంచ్ గా గెలిపిస్తే సుంకిని గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని సుంకిని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి షాజీ పటేల్ పేర్కొన్నారు. సుంకిని గ్రామంలో ఆదివారం ఆయన తన అనుచరులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... గ్రామ ప్రజలందరూ తనను ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను గ్రామంలోనే ఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల సేవలను అందిస్తానని చెప్పారు. ప్రజలకు ఏ సమస్య ఎదురైనా అండగా ఉంటానని చెప్పారు. తనను గెలిపిస్తే ఎమ్మెల్యే పోచారం సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. అధికార పార్టీ అభ్యర్థి సర్పంచిగా గెలిస్తే గ్రామానికి నిధులు వస్తాయని గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ డిసెంబర్ 11న జరిగే ఎన్నికల్లో ఆలోచించి అధికార పార్టీ అభ్యర్థి అయిన తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ తనను గెలిపించాలని కోరారు.

## లక్ష్మీ బాయి ఆనంద్ రావు పటేల్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

### సుద్దులం ఆనంద్ రావు పటేల్



**కోటగిరి,దీక్షప్రభ:** సుద్దులం గ్రామ సర్పంచ్ గా లక్ష్మీబాయి ఆనంద్ రావు పటేల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆనంద్ రావు పటేల్ కోరారు. సుద్దులం గ్రామంలో ఆదివారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ రావు పటేల్ మాట్లాడుతూ... సుద్దులము గ్రామ ప్రజలు తమను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను సర్పంచ్ గా గెలిస్తే గ్రామంలోని నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, ప్రజలకు విద్య వైద్యం మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే ఫుట్బాల్ గుర్తుకు ఓటేసి ప్రజలందరూ తమను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### పోతంగల్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంధపు చైతన్య పవన్



కోటగిరి దీక్షప్రభ: అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని అయిన తనను గెలిపిస్తే పోతంగల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంధపు చైతన్య పవన్ పేర్కొన్నారు. పోతంగల్ గ్రామంలో ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గంధపు పవన్ మాట్లాడుతూ... పోతంగల్ ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి తన భార్య చైతన్యను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టినట్లు చెప్పారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తమకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు సహకారంతో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామస్తులందరూ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తనను ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# నన్ను ఓడించేందుకు గుంపులు కట్టిండ్రు

- ప్రజలు నా వైపే ఉన్నారు అంతిమ తీర్పు ప్రజలదే
- కోటగిరిలో అభివృద్ధి బీఆర్ఎస్ హయాం లోనే జరిగింది
- ప్రజలు కాంగ్రెస్ నాయకుల అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దుబిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తేళ్ల రవికుమార్



**కోటగిరి,దీక్షప్రభ :** కోటగిరి గ్రామ అభివృద్ధి సీఎంగా కేసీఆర్ ఇచ్చిన నిధులతోనే బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే జరిగిందని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తేళ్ల రవి పేర్కొన్నారు. కోటగిరి గ్రామాన్ని ఈ నాయకుడు తన సొంత నిధులతో అభివృద్ధి చేయలేదని చెప్పారు. కోటగిరి గ్రామంలో ఆయన తన అనుచరులతో ఆదివారం స్థానిక కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనను ఓడించేందుకు అన్ని పార్టీల నాయకులు కలిసి గుంపులుగా వస్తున్నారని ఎద్దేవా చేశారు. గ్రామంలో ప్యాకేజ్ పార్టీలన్నీ ఒక్కరికి మద్దతు ఇవ్వడం వెనుక దాగి ఉన్న కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. తాను సర్పంచ్ పదవి కోసం విదేశాలనుండి రాలేదని కోటగిరి గ్రామంలోనే పుట్టి పెరిగి ఇక్కడి సమస్యల ను పూర్తిగా ఎరిగిన వాడినని చెప్పారు. గ్రామంలోని అట్టడుగు వర్గాల నుండి ఉన్నత వర్గాల వరకు ఉన్న సమస్యలన్నీ తనకు తెలుసని సమస్యల పరిష్కారం కోసం తన బ్యాట్ గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కోటగిరి గ్రామం కెసిఆర్ హయాంలోనే అభివృద్ధి చెందిందని గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి ఏంటో నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలకు నమ్మవద్దని చెప్పారు. బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపించి సీఎం కేసీఆర్ కు బహుమతి ఇవ్వాలని ప్రజలను కోరారు. తనను ఓడించేందుకు గుంపులు కడుతున్నారని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కుట్రలను గమనించి డిసెంబర్ 11న జరిగే ఎన్నికల్లో ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. తాను ఒక్కడినే కపట కాంగ్రెస్ నాయకులపై పోరాటం చేస్తున్నారని అంతిమ నిర్ణయం ప్రజల చేతుల్లోనే ఉందని ప్రజలు ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు. తన ఓటమి కోసం రాష్ట్ర నాయకులు సైతం వచ్చి ప్రచారం చేయటం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రశ్నించే గొంతును ప్రథమ పౌరుడిగా గెలిపించాలని కోటగిరి ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను

- నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి
- పోచారం,కాసుల అండతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను
- కల్లూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కర్రోల్ల సాయిలు



**కోటగిరి,దీక్షప్రభ:** తనను సర్పంచ్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని కల్లూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కర్రోల్ల సాయిలు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆయన ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 15 ఏళ్లుగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తున్నానని, ఉన్నత విద్యను అభ్యసించిన తనను ఎమ్మెల్యే పోచారం సర్పంచ్ గా పోటీలో ఉంచారని అన్నారు. గ్రామస్తులు అందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికార పార్టీ అభ్యర్థిని అయిన తాను సర్పంచ్ గా గెలిస్తే ఎమ్మెల్యే పోచారం సహకారంతో గ్రామానికి కావాల్సిన నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. అధికార పార్టీ అభ్యర్థి సర్పంచిగా గెలిస్తే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఇతరులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో 50 మంది నిరుపేదలకు ప్లాట్లు ఇచ్చి అందులో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తానని చెప్పారు.



## ప్రజలు ఆశీర్వదిస్తే పోచారం సహకారంతో అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ ఎక్లాస్పూర్ క్యాంప్ సర్పంచ్ అభ్యర్థి సీతా కుమారి

**కోటగిరి, దీక్షప్రభ:** ఎట్లాస్పూర్ క్యాంప్ సర్పంచ్గా తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సీతా కుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె తన అనుచరులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తనను సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. తనకు కేటాయించిన ఫుట్బాల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాను గెలిస్తే గ్రామంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

- పోతంగల్ లో గంధపు చైతన్య పవన్ కుమార్ ను గెలిపించండి
- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**కోటగిరి,దీక్షప్రభ:** బాన్సువాడ బాన్సువాడ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు సర్పంచ్లుగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కోరారు. పోతంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంధపు చైతన్య పవన్ కుమార్ తరపున ఆయన సోమవారం సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ... గంధపు పవన్ రాజకీయంగా అనుభవం ఉన్న వ్యక్తి అని ఆయన చేతిలో గ్రామం ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. పవన్ ను గ్రామస్తులందరూ సర్పంచ్ గా గెలిపించాలని రంగాల అభివృద్ధికి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. స్థానిక మైనార్టీ నాయకులు పవన్ కు అండగా నిలవాలని కోరారు. గ్రామస్తులంతా గంధపు చైతన్య పవన్ కుమార్ కు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల శంకర్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుకు ఓటేసి మీనా జగన్నాధ రావును గెలిపించండి

### గ్రామస్థులకు సుద్దులం జగ్గు పటేల్ పిలుపు



**కోటగిరి, దీక్షప్రభ:** సుద్దుల గ్రామ ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మీనా జగన్నాధ రావును గెలిపించాలని స్థానిక జగ్గు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం శుద్ధులం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథ్ రావు పటేల్ మాట్లాడుతూ... సర్పంచ్ బరిలో ఎంతమంది ఉన్నా అభివృద్ధి చేసే ఆలోచన మాత్రం కొందరికి మాత్రమే ఉంటుందని గ్రామంలో గతంలో సర్పంచ్ గా పనిచేసిన తనకు గ్రామం పై పూర్తి అవగాహన ఉందని గ్రామంలో అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తన భార్య మీనా జగన్నాధ రావును ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలు మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తే గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. కావున అందరూ ఉంగరం గుర్తుకు ఓటేసి మీనా జగన్నాధ రావు పటేల్ ను గెలిపించాలని కోరారు.

## లేడీస్ పర్స్ గుర్తుకు ఓటేయండి ఖలీల్ భాయ్ ని గెలిపించండి

**కోటగిరి,దీక్షప్రభ :** కోటగిరి గ్రామ ఓటర్లంతా లేడీస్ పర్స్ గుర్తుకు ఓటు వేసి ఖలీల్ భాయ్ గెలిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఖలీల్ భాయ్ కోరారు. కోటగిరి మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ తనకు ఓటేసి గెలిపిస్తే తను భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు. నేను గెలవనని చాలామంది అంటున్నారని కానీ ప్రతి ఒక్కరూ తనకు ఓటు వేస్తే తను గెలిచి చూపిస్తానని అన్నారు. ప్రజలందరూ ఇతరులు పంచే డబ్బు మద్యం తీసుకొని తనకు ఓటు వేయాలని కోరారు. రోజుల్లో 15 గంటలు తాను బస్టాండ్లో అందుబాటులో ఉంటానని తనకోసం ఎవరు ఇంటికి రావాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. తాను బస్టాండ్ లో 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీరుస్తానని చెప్పారు. ప్రజలు డబ్బు కు మధ్యానికి లొంగకుండా తనకు ఓటు వేసి గెలిపిస్తే భారీ మెజారిటీ వస్తుందని చెప్పారు. ముఖ్యంగా కోటగిరిలో మైనార్టీ నాయకుడిగా పోటీలో ఉన్న తనకు మైనార్టీ నాయకులందరూ ఓటేసి గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సేవలు చేస్తానని అన్నారు. తన సొంత డబ్బులు 10 లక్షలు ఖర్చు చేసి గ్రామస్తులను అభివృద్ధి పరుస్తానని చెప్పారు. తాను నిజాయితీగా పనిచేసే నాయకుడని న్యాయం కోసం ఎంతవరకు అయినా వెళ్తానని చెప్పారు.



